
శ్రీరస్తు.

పారువేటకథా

సంగ్రహము



ఇయ్యది

కర్నూలుజిల్లా వోర్వకల్లుగ్రామం

శ్రీకేశవస్వామి వుత్సవమునకు

నైజాము యిలాఖా యిల్లూరుగ్రామం

అప్పకవిగారిచే చెప్పబడినది

కర్నూలులోవుండే

గుంతా సుబ్బన్నశ్రేష్ఠిగారిచే

ప్రచురింపంబడియె.

1918

చంద్రమౌళీశ్వరప్రెస్, కర్నూలు.



శ్రీ

పారువేట కథా సంగ్రహము.

శ్లో॥ శ్రీకాంతాకుచకుంభకుంకుమలసద్వక్షః ప్రదేశం సదా । ధ్యాయేత్ఫుల్లసరోజపత్రనయనం బ్రహ్మాండభాండోదరం ॥ పాకారిప్రముఖాఖిలామరవరభ్రాజత్కిరీటప్రభా । భాస్వత్పద్మయుగ్మాంఘ్రికం గిరిగం శ్రీకేశవస్వామినం ॥

ద్విపద॥ శ్రీమించుకందనూల్ శీమలోపలను । శ్రీరమణీకిల్లుచలగుచున్న శ్రీఘనంబైన నారసింహ క్షేత్రమునను । అనుదినంబును బ్రోచుచునుంబు కోదరా । నందనందనుడనవాప్త్యతుడు । కందర్ప దర్పహరాకారుడచ్యుతుడు । శ్రీకేశవస్వామి శృంగారముగను । పారువేటవనవిహారముసల్పుటాని । ఘన్నమచారకుపోలుమోహనను । తిన్నగా [illegible] బులకంబుతిర్చి । [illegible] ముకరత్న భాసితకిరీటంబు । [illegible] తిమూర్తులై [illegible] । పోగులుచప్పుల [illegible] । [illegible] హారంబు [illegible] । తారహారంబుల [illegible] బుగానై [illegible] హారంబు గానకౌస్తుభమణిబూని । పచ్చలకడియాలు శా [illegible] బంధనుల్లను । హేమ [illegible] మయమేఖలదాల్చి ।

రవలుచెక్కిన నూపురములు పాదముల । నవిరళం
బుగ దొడ్గియందమింపొంద । బంగారు శాలొప్ప
వలెవాటునై చి!రంగుగాగరుడతురంగంబు నెక్కి ।
కరమొప్ప శంఖుచక్రములు నందకము । గడిమీ
రుచునుండు కౌమోదకియును । సరభసంబుగ శా
ర్ఙ్గ చాపసాయకము । యిరవొందగా వహింబుఁ
చి మోదమున । నరసిద్ధసాధ్యకిన్నరవిహంగాహి ।
గరుడోరగామరగంధర్వయక్ష । సురమరుదష్ట
వసుప్రముఖులును । పరమానురాగసంభృతులై
కొల్వ । రమణ హెచ్చరికె పరాక వహోయనుచు ।
క్రమమున వేత్రధారకులునుతింప । అంగకళింగ
మహారాష్ట్రలాట । బంగాళవంగ నేపాళ సౌవీర ।
సౌరవిదర్భపాంచాలాంధ్ర । కుకురసూరసేనా
వంతిచోళభూపతులు । కరితురగాందోళికారూ
ఢులగుచు । యిరుగెలంకుల రాగహితులుప్రధా
ను । లరయంగసుకవిగాయకులొప్పచుండ । పౌ
రకామినులు సంభ్రమము తోడుతను ; హారతులి
య్యగా నత్రివశిష్ఠ । గాలవకశ్యపగాధేయకణ్వ ।
వాలఖిల్యాదులు వరుసదీవించ । పున్నాగసౌరా
ష్ట్రమోహనసురటి । కన్నడగౌడ శ్రీకల్యాణి కా
పి । పూరియాహిందియు కాంభోజి వరాళి । భైర
విమధ్యమావంతియు కాళా । సర[illegible] బాడిచ

తుంతుంబోడ । సరిగమపదనిస స్వరయుక్తముగ
ను । సరవిమూర్ఛలతాళసంగతులోలయ । సుమ
చిరంబుగ వేశ్యసుందరుల్ బాడి । ధరపతాకత్రిప
తాకార్ధచంద్ర । కరకర్తరీముఖకటకాయుబా
ధి । హస్తముల్ద్రిప్పుచు నభినయించుచును ।
శిస్తుగా నాట్యంబు చేయుచుండగను । భేరికాతమ్మ
టవిజయనిస్సాణ । భూరినాదంబులుఘోరుకొల్వ
గను । మెల్లమెల్లనెజని మేదినీనాథు । డల్లనప్ప
ణమటువిసర్గమించె । ఘనసార కేతకీఖర్జూరనింబ ।
పనసజంబుదాడిమపాటలాశోక । తాలతమాల
హింతాలరసాల । సాలవటాశ్వర్థచంపకవకుళ ।
కుందకురంటకకుటజకపిత్థ । చందనప్రముఖభా
స్వద్వనంబులను । కలకంఠశుకశారికానీలకంఠ ।
కలకలరవము వేట్కలు శేయుచుండ । కలహంస
సారసకలరవాక్రోర । కలితంబులైనట్టికాసారము
లను । కనుగొనిమల్లికాకాయమానముల । షాగ
గిండ్లయందుపుష్పాడిదీవులందు । సరములస్త్రశము
లసంచరించుచును । పంకజమకరందపానమత్తాళి ।
ఝుంకారములువిని సంభ్రమించుచును । చల్లని
పులినదేశంబులయందు । నుల్లంబురంజిల్లనొనర
గూర్చుండి । చలువలిఘోరరాలజగతిపైకూర్మి ।
జాలయుగాంబెముసేపువిశ్రమించుచును । సరసీత

టంబునసఖులతోడుతను । పరసానురక్తు దైజల కేళిసల్ప । ధనువుప బాణసంధానంబు జేసి । వనర మృగంబులబడవైచియంతటను । యరవిరాశ్రీర మామణిశౌరిభావ । మరసిరండనిప్రియురాంద్ర నుబనుప । వారలుజనిప్రియువార్తలాద్యాంత । మారూఢముగ తెలియంగనీక్షించి । చెలువంద గాలక్ష్మిచెంతకువచ్చి । పలికిరావేళ నాభామినీ మణులు ॥

చెలికత్తెలు:—చణుకు॥ వెలది మేమేమాని వివరింతుమమ్మా । నీ చెలువ్రానిహోయలెల్లు తెలియాదలెనమ్మా ॥ పలుకూలక్రియలచిన్నెల నేర్పరించా । గలశేనీవలెమూర్జగంబుల నెంచా ॥ వెలయామిసందేహములునూ బాపగనూ । తల పోయుగ మేమెంతటివారమిలను ॥ వెలది॥

క॥ అనిచెలికత్తెలుబలికిన । విని కమలాంసతియు దేమొవింతబొడమెనం । చనుమానించిమొకించుక । కనుగవ కెంజాయదోపగానిట్లనియెన్ ॥

లక్ష్మిదేవి:—చణుకు। భైరవి॥ మోసమాయ గదవమ్మా । మొంనుకోసమోకానిరాడమ్మా । దోపకారివిధిచేసి తూపులవానిగాశిపడగ నును టవార్సినేమిసేతు ॥మోస॥ మాటమీరకున్న వానూ । మొకవోట మేలెకిందురాడూ । బూట

కాముమ్ముగయాటకనుచు కనుమాటిపోయియే
చోటగూడినాడో ॥మోస॥ లేశమైనదయ లేక ॥
వాడుచేసిన విధమెంచకో కా। వాసవాదిసురవం
ద్యావ్రోరుకంటి। యీశుడైనచన్న కేశవుడేగవె॥
మోస॥

ద్విపద॥ వింటిరేయిపుడు నావిభునిభావంబు।
కంటిరేమీరుజగంబులయందు। యచ్చటనెసను
యిటువంటివార్త। లక్ష్మీ...నేయనిచింత
నొంది। పురుషులువంచకుల్ బూటకులకట।
కరుణావిహీనులు కపటమానసులు। విరిబోసి
నూతనప్రియులువారలను। అరయంగనమ్మరా
దనివచియుంచి। అప్పు...తిరుమంగమాళ్వార్ ...
లిచి। తప్పకఅతనికంతయువినుపించి। ...
మీరిప్పుడుపుండరీకాక్షు। పంచనజేరెద్రవ్యము
గొనిరండు। అనుచులక్ష్మీదేవి అనుమతివడసి।
పనిచినచనిరెనాబ్రాహ్మణోత్తముడు॥

సీ॥ అరయతిరుమంగమాళ్వారులపుడెకదలి।
చంచువారలనెల్లరావించివారి। కావిధంబంతయు
ను తెలియంగ దెల్ప। సమ్మతించియువారలుత్సా
హమునను॥

ద్విపద॥ చికిలినాయకునుడును చిన్నకూనను
డు। ...టబలుండైన నావ్రుల ...। ...గడు పాచ

డు చినవోబుళపతి। రంగడుకూనుమరాజుగంగ
డును। పోరైనసరదారి పెడ్డవాయకుడు। చేరికొ
ల్వగపెద్దచంచునాయకుడు। కొమరొప్పగాఫు
ట్టగోచుబు బెట్టి। కమనీయ నాసికాగ్రంబుల
యందు। తిలకంబులోరగాదిద్దికమూను। లలు
గులు ధరియించి యతిరయంబునను। వొచ్చి
తిరుమంగయాళ్వారులచుట్టు। మచ్చికమీర ము
మ్మారులుతిరిగి। తెగవంక వంకగా దండముల్
బెట్టి। అగణితోత్సాహులై యనుమతివడసి।
చని చని మెల్లన చక్రిచిహ్నములు। కనుపడకుం
డగా గైకొనివచ్చి। ఘోరైనసొమ్ములు వేర్వేరు
గాను। శ్రీరమాదేవికర్పించిరావేళ॥

గీ॥ అపుడుశౌరివన విహారంబుచాలించి।
కొంతసేపుచంద్రకాంతమణుల। వేదికాస్థళమున
విశ్రమించియులేచి। సకలదిశలుజూచుసమయ
మునను॥

ద్విపద॥ అంతవిష్వక్సేనుడావేళసైన్య। మం
తయుగని సకలాభరణములను। కనుపడకుండిన
కమలాక్షుతోడ। వనువందగసిట్టులనిపల్కుకదొడ
గె। స్వామిపరాకుహెచ్చరికయీవేళ। యేమి
కనుమాయమోయురుగరాదయ్య। వనజాక్షుద
వ్యంబువంచనచేసి। కొనిపోయిరెవ్వరగోయని

పలుక। వినిహృషీకేశుండువిస్మయంబావి। పని వారకులబిల్వబనిచి యావార్త। వినుపించి సొమ్ములువెదకుపొమ్మనిన। తనరమహాప్రసాదంబ నిశౌరి। యనుమతితోడుతనప్పుడేకదలి। వన మార్గమెల్లనుపరికించుచూచి। యిద్వేయముగులజా డ లిద్వేముత్యములు। పవడాలపేరులు బడియు న్నవిచట। యిదెకూర్చున్న తావిచట యామ ల్లె। పొదరింటజాడనే పోయినారనుచు। చనిచ నియిప్పుడా శౌరిసొమ్ములును। కనుగొనిపల్కెర। ఘనమోదముననూ॥

చణుకు॥ కంటిమి పొడగంటిమి కంటిమయ్యా మేము। తుంటవిల్తునిగన్న దంటయైన తమ్మికంటి సొమ్ములజాడ॥ కంటి॥ మేలయినగోమేధికములు పు ష్యరాగము। నీలాలుముత్యాలుదాల్చినసొమ్ము॥ కంటి॥ రంగుమీరంగశ్రీరంగనాథునిమేన। శృం గారించుచున్న బంగారిసొమ్ములు॥ కంటి॥

ద్విపద॥ అనియందరతి కుతూహలముతో ఘనను। చనిచనియిప్పుడా జాడవెంబడిన। శ్రీర మామణియింట చంతకువచ్చి। ద్వారపాలకుల కావార్తమానంబు। అరయంగపల్కె మీయం తఃపురమున। సరసిజపత్రలోచనునిబంగారు॥ సొ మ్ములున్నవిలెస్స చూడుడీయనిన। సమ్మతించక

యులక్ష్యంబు శాయకను। శ్రీరమణీయూ వార్తచ
లగివిన్న వుడె। యేమనునోయిష్ట దీరీతిద్వార।
శీమనుబల్కగ శీఘ్రంబు గాను। నిగామందిరము
లకు మీాగుపొమ్మనిన। వారలు వేగమే వచ్చి యీా
వార్త। శౌరికిచెప్పనసంశయంబాది। పరగంగ అ
ష్టాదశ భామాలలామ। తెరగెటువంటిదో త్యా
గితెల్లమిగ। తెలియంగవలెనని ధీయుతుండగు
చు। వలస్ఫ్టప త్రికవాసివంపించె॥

కేశవస్వామి:—చూర్ణిక॥ శ్రీమదఖిల గీరు
స్వాదళన పాటవ శతకోటి ఖరతరుణీ ప్రముఖ
సుసుందరీ నికార కాశ్మీరప్రభాభాసిత రత్న
సింహాసనాసీన। కరుణాకటాక్షదీక్షణ కౌముదీ
కాంతి దూరీకృతదారిద్ర్యాంధకారే। రాకాప
ర్వపూర్ణనిశాకరసన్నిభవదనే। జలరుహాసేదనే।
యుష్మత్పరిచారకః సకలాభరణప్రముఖవస్త్రాని
గృహీంత్వా। త్వచ్ఛిద్ధాంతముపవిష్టాః ఏతద్రవ్య
ంతందత్వామామపాంగే నావలోకయా॥

లక్ష్మీదేవి:—చూర్ణిక॥ శ్రీమత్కమలసంభ
వ భావా ఖండలాది నిలింప నికర మస్తకన్య
స్త హాటక కోటీర సంధానిత మందార ప్ర
సూన మాలికా మకరంద బిందుధారా। ధా
తకంజాత హాలకులిశమయ వర్షుపాదిన్కేఖాలం

కృతపాదారవింద। నందావనజా ప్రముఖనల్లభ సుందరీసందోహా పీనపయోధరలక్షిత మృగమద చిత్రపత్ర భంగనై పుణనఖరజాలా। హాటకచేలా ప్రభాతకాల భానమాన భాస్కరకోటి విభాసి త తపనియ్య కిరీటహారు కేయూరమంజీర స కలాభరణాలంకార నవమోహనాకారా। వజ్ర వైఢూర్య గోమేధికపుష్యరాగ మరకతభర్మ హార్యపాదిపాద విభాసితోర్వకంటి పుటభేదనః శాంతా। శాంతశమదమసద్గుణనికాయ చన్నకే శవరాయత్వదియ్య ప్రతికాభిప్రాయం హృగ్గత మమజ్ఞైతు। ఏతశ్చార్యం మయానజ్ఞాతవ్యంను తసంభవతి తత్త్రివవిచారణీయ్య॥

ఉర్వి:—గీ॥ అనుచుజాబువ్రాసి యొసిచిద వ్యాక। జనులచూచిమీరుసరభనముగ। తలు పువేయుమనుచుపలికిసింహాసనా। సీనయగుచు నుండెచెలులుగొలువ॥

కేశవస్వామి:—గీ॥ ఇందిరాదేవి భావంబు డెందమునను। తలచియీవేళయేలతాత్స్వబో ధ। చేశెనోకాకయున్నయీకష్టమేల। కలుగు ననిసంశయించి శ్రీకాంతుడపుడు॥

గీ॥ శ్రీరమామణిభవనంబుచారవచ్చి। తలుపు మూసినజూచి చిత్తంబులోన। సంశయించుచుమె

ల్ల నెజలజనేత్రా నేత్రునీట్లనిపల్కె విచిత్రముగను ॥

రాగం, తోడి, చాపు.

కేశవ:—నారిజనేత్రిక వాటముమూసిన కారిణమేమే చెప్పవే భామ ॥కా॥

లక్ష్మి —కారణమునీ కెవ్వ ధీరతతో నీవే రేమూ చెప్పవోయీ కృష్ణ ॥వే రే॥

కేశవ:—తరుణిరో నీమాధవుడను నాతోపరిహాసములకేలే భామ ॥పరి॥

లక్ష్మి:—సరసిజనాభ వసంతుడవైతే తరురంజన శేయుమోయి కృష్ణ ॥తరు॥

కేశవ:—శరధర వేణినే వసంతుడగానే చక్రినిగనీవాడ భామా ॥చక్రి॥

లక్ష్మి:—గరిమెతోడ చక్రివినీవైతే కలశంబుల శేయుమోయీ కృష్ణ ॥కల॥

కేశవ:—కరినిభయానకులాలుడగానే హరినే ముగ్ధులగుమ్మా ॥నరహరినే॥

లక్ష్మి:—హరివైతే బాగాయనట్టయితే నరుమగగంతులువేయూ కృష్ణ ॥నరు॥

కేశవ:— హరిణాక్షిరో తరు చరుడనుగానే తరుణీధరుడనెకొమ్మా ॥తరు॥

లక్ష్మి:—ధరణీధరుడవైతె వల్మీకములో పెరగదూరుపోవోయి కృష్ణ ॥పెర॥

కేశవ:—వురుగముగానే వురుగనాథ మద
హారుడనముగ్గుగు మ్మా ॥మద॥

లక్ష్మి:—విహంగమునటైతె యంబరమున
నం పోవ్వాయి కృష్ణ ॥యంబ॥

కేశవ:—కీరవాణిఖగపతిసేగానే వార్వకంఠకే
శుడనేభామ ॥వార్వ॥

లక్ష్మి:— వారువకంటీశుడవైతే పర నారీచి
హ్నాలవేమో కృష్ణ ॥పర॥

కేశవ:—నీలవేణిగోనేర మేమి నాపాలగల
దా చెప్పవేభామ ॥నాపాల॥

లక్ష్మి:—బాలకృష్ణ వాదేలనీతోనిక చాలు
చాలు పోవ్వాయి కృష్ణ ॥చాలు॥

కేశవ:—ద్విపద॥ నలినాయతాక్షియన్నడు
లేనివింత । గలగెనిప్పుడిదేమొకానినేనెంత । పిలి
చినపలుకవు ప్రియములాడుతను । కనుగొనవే
లనేకౌంగిటచేర్చి । తనివిదీరంగ సుధారసంబొ
లుక । చక్కెరకెమ్మోవిచవిచూపిముద్దు । చక్క
లనొక్కచౌశీతిబంధముల । కలయువుమునుపటిక
రుణలేదాయ । చలపట్టినన్నురచ్చలపెట్టనేల ।
తలపోయనేనేమితప్పుచేసితిని । తెలియకవట్టిసం
దేహంబుమదిన । నిలుపకలేనిపోనివి యూహచే

సి। పలుకకనొకచెలిభామలువినక। పొలియల
కలువరానిపొందమీసన్ను ॥

లక్ష్మి:— ద్విపద॥ మేలుమేలు ముకుంద మె
చ్చితిభళిర। సోలించిబేలించి నెక్కించిచాల।
లాలించిహాయలుగల్గంగజల్కెదవు। ఘన
వర్ణ మొకమిచ్చకపుమాటలిచట।పకకిరావిక నా
తోపలుకంగవద్దు। ఈనగలీమాయలీకపటంబు।
యీవయ్యారపువుస్కు తెల్లనుసీదు। ప్రియభామిను
లువిని ప్రేమచెందెదరు। రయమునసీయంతరం
గపువినరు। యెక్కడగలదోరాకేందుబింబాస్య।
అక్కడికేపొమ్ముయిఘ ఆలస్యమేలా॥

కేశవ:— గీ॥ నిన్నువిడిచి అన్యమెన్నడుమె
రుగని। వానినన్నులేనిపోనివాట్ల। నిందపాలు
జాయసీకునర్హముకాదు। రాజవదనమదమరా
ళగమన॥

లక్ష్మి:— శ్రీరాగం - చణకు॥ పోరాచక్కని
సామిగా। పోరాపొమ్మాటవాకంటి విహరాశ్రీచ
న్నరాయా॥ మంచిమాటలగా రావించిపొచ్చె
వునేసి। వంచనలకుసహింపెటిదానగాను॥పోరా।
మేలూగా సీతోడూతా వాలూగా పడగవాని।
కేళీవినగీవాజవరాలి మందిరమిదిగాదు॥పోరా॥
సిలావర్ణాంగ స్త్రీప్రియురాలు కనునొన్నవిన్న

హేళా వాజేసి వామ లేలా వాఁడ లేది ॥ పో గా॥

సీ॥ అన్యకాంతామణులతోడ రహస్యకేళి । సల్పినటువంటి చిన్నెలు తెలిసిచూడ । నీకు నీరంబు నందు కప్పు చుచుండ । యరుగనన నీప్పనే కుండలీంద్రశయనా ॥

కేశవ:— గీ॥ తరుణిరో యన్యకాంతల గుణములనగ । దగునె నామీద నోకై తలచిచూడు । కలుగు నేపంకరుహనేత్రి కనకగాత్రి । చంద్రికాహాసి చంపకచారుహాసి

లక్ష్మి:— శా॥ హా ఫుల్ కల్యాగ యోషితాంగి కనులుర్ చుంబించినావ్ నా భళీ । కెంపుల్ పక్కేరిణంబు శాయడగు నీ కెమ్మోవి పైనీతరు । కస్తు పన్నంబు ముకాటుకంటె నదియేచందంబునర్ జ్ఞా కనూ । హింపర్ వొచ్చునో ఘోగ్యారంగసగ రాధిశాహక్ కేశవా ॥

కేశవ:— అష్టకపద్యార్థం ॥ అంగనమాపుణ్యంగా వనవిహారము సల్పుచుండ । సంగ సాక్రందనరత్న కాంతి దగుర జలుసేరడి బాల్గ జూచినా । పాదముతో భుజించినను సల్లగ మోదిక కీలించుగాని చేసి । క్రౌంచ ము కలలాము తీక్షిణిగ కాటుకగానునస్తువే ॥

లక్ష్మి:— పీసార్థం । రేగుప్తి ॥ సుందరరూప

యోచందనగంధిని లీలతోడుత కౌగలించినావో। కాకున్న నీమువక్షంబున ముత్యాలహారంబు లరుణంబులగుటకేమి। కారణంబిపుడు। నిక్కంబు గానాతోడ తెలియంగబల్కుమీవాక్య। దబ్బరాలాడవలదూహటకాచేలా। పలుమారీరీతిగానే పలికితప్పించుకొనియెద యిలలోనిసాటిజాణ గలదే యొయ్యారైనగాని। తెలియంగబల్కుమీవాక్యాశా॥ దబ్బ॥

కేశవ:—సీసార్థం॥ జలజాక్షివక్షోవిందలుపల్కన్యాయమా యరుణప్రభాసితమై వెలుంగు। కౌస్తుభంబెడను ప్రకాశింపనామణి ప్రభలముత్యాలహారంబులరుణ। కాంతులవలెదోచెగాని నిక్కంబుగా। నేరామిత్తైనగల్గునే। యీవిధముగాన నీరజనేత్రి పల్కనెసారెసారెకు వోట్టి ఆరూడూరాలు బెట్టి యీరాసములుబల్క మేరాగాదెంచాగాను॥నేరామా॥

శ్రీ:—కందార్థం॥ శంకరా॥ జలజాయతలోచనభాం। కులకేమినీమమేన ఘుమఘుమమనివా। సిలుగంధంజేభామిని। యలదెచు తెలియంగబల్కుమలికాతక్కుబితా॥ హాటకనేత్ర జలధరగాత్ర। చతురరాయనీమాయలమాటలు। నిచట తెలియవచ్చెనేమొ పలుకంగవచ్చెద॥మలికా

కేశవ:— కందార్థం॥ వనమాలనే క్రీడార్థము।
జని యుండగ వైపిన చరులతి మోదం। బున పూజ చేసి
క్రీచం। దనమలదిని నాము మేన తనుకాంతి హే
మా। సద్గుణశీమా వనజాతధామా। పనిబూని
యవ్యకేమనిభోధ చేసిన మనసులోఁ లసిజనుని ప
ల్కనచ్చునే। తనుకాంతిహేమా॥ సద్గుణశీమా॥

లక్ష్మి:— శా॥ సీరేజాయతనేత్ర సీయుడుగు
లన్ నిర్వొప్పగా నెవ్వతో। పారాశించినదట్లగా
నియుడ నీపాదాబ్జములన్ మేలుకా। శ్రీరంబేమిని
కంటె నాతో చెప రామీనధ్వజానంతశ్వ్రా। నారా
వోరువకంటి భన్యవగరా గారాహరీ కేశవా॥

కేశవ:— వృ॥ పొంకముతో నదీవృతిన భూ
మాలయాదు మానీంద్రకన్యకల్। కుంకుమ బు
క్కకప్పురము గుప్పుచు మేలన మాచంచనా।
వంకమ్రుగాళి కై చసినపార సరోజములు జాగాని
యే। శాంకముఖీలలామ యిసుమంతైనన్ నిడు
నేరమున్నదే॥

లక్ష్మి:— అష్టకం॥ నందనందన దేవధూటి
పెనంగి మన్మథలీలలన్। పొందితివా కానున్న న
ఖములపోటులంగమునందు నీ। కెందుకుండును
శర్వపద్మ భవేంద్రవందితపాదసా। క్రందనోంల
వర్ష వ్రోరువకంటి పట్టగ కేశవా॥

కేశవ:— అష్టకం॥ చంచలాక్షి స్వాగాళికో
సము సంభ్రమంబున మెల్లగా। పొంచిపొంచివిన
నుకేశకి పుట్టినాటికిదూరగా। వంచితంబుగజీర
లాగముందు గన్పడెగానియూ। హించనేరము
లేదు నాయపనిందబింబసిభాసవా॥

స్త్రీ:— సీ॥ సాగెనా సాకేక్ చంద్రంబునవి యు
క్తి చేసస్నిటికి బదుల్ చెప్పి చెప్పి। వసగుగా తప్పిం
చి కొనియద సీసాహాసముగ కేశాని యేయను
లక్షైన। నంవియేసిన లతాంగితో మతస్నిద్రగాచి
మున్నె కేళికలసినావు। కాకున్న పుండరీకంబు
లు బోలెను కన్నులకె జాయ గలుగ లేమి। కా
రణంబు యట్లు బోసంగినచ్చు। నెల్లియుబంకు
ను నాత్తోడన్ చారి। కాముడీహాసవర్గువకం
టివాస। చన్న కేశవరాయ అన్నిపాపిధ్యేయా॥

కేశవ:— సీ॥ చంచలాయతాక్షి కోతిగనిమాట
లు బల్కియగుచు బెట్టుపురకి పగతియంటి। ఋ
తుపాపెంబకే యేవెంతగప్పిన నిజముగదాయనె
సిలవేసి। అయినజెప్పెదవినుమ నతింలో పురుసు
షులంబుతప్పించుకై కాలకొద్ది। చపలనేదాసవెంట
నతో యుక్కన్న తోగడయు మొక్కి విన కనులకు పు
ను॥ కెంపుగోచనుగాని యూహింపగాను। నిద్ర
మంపులుగావివి నిక్కముగను। నమ్మవేసరుద

కంటి శ్రీనగరధామ। లపనజితసోమ శ్రీమహిలా
లలామా॥

లక్ష్మీ:—చణుకు॥ భళిరాబాంకిణి వెంతపొ
షవియాలావలనొప్పగా నేనస్త్రమేలీలా। పసు
పుచాయలుగలిగె బాగాయతేదా। పుసిగనీదే
మి తెలుపుము శైలాధీరావరదా పోరునకంటి
పట్టణాకేశా। పరమపావనభక్తపాలగోపాలా॥

కేశవ:— చణుకు॥ చంచలనేత్రి పోలించి
చూడకనే। వంచనమాటలు పలుకంగనగునే। త
లచపీతాంబర ధరుడానికపులు। పలుకంగవినలే
దె వరగనాహుయలూ। శ్యామావోరునకంటి ప
ట్టణధామా। శ్రీమహితనానాజితపూర్ణసోమా॥

లక్ష్మీ:—ద్విపదార్థం॥ రేగుప్తి॥ పడతియవ్వ
తొగండభాగంబులందు। కడువేడ్క చుంబించెకా
కయుండినను। విడియంపునసము యేవిధమునన్న
దె। విడియామేలనుపల్కరా। నాతోడనీయా
గడములు పన్కిరాప్పరా। ఘడియాఘడియాకు
నిట్లు కల్లాలాడితె నిజడకొద్దనీవీపున రఘుడియాక
నేనువేతు॥ విడియా॥

కేశవ:—ద్విపదార్థం॥ చానరోపాదరింక్ష
నందునజంటితేన। హైకొనబోయితేచెక్కుదో
యి। పైనంటెనుగాని చుంబనమిదిగాదు। మా

నవలీలలాహమా తనుకాంతిహేమా। అవాఛజితసో మా। యేనాతికై నాతల్పగానూ నాయందుయుం చుకై నా నేరము లేదు। లేక పోనీ యాలా॥ మా వా॥

లక్ష్మీ:— యాలాలు॥ వెళ్లావెళ్లానపుడం గు। మేకములకొరకునేను। మల్లెపాదలాసంచ రించగా। వాసనా నామేనెళ్లానింజే నిజమూాన మ్మావే॥

లక్ష్మీ:— కం॥ యేరమణీకుచములకా। శ్రీ రాంకితముకరికా విచిత్రరచనలుౘ। నేరుపునస లిపితిమెనీ। గోరులకంటినదిచూడు మక్కుమన్మ హారీ॥

కేశవ:— కం॥ బిసరుహాలోచనపాటల। కు సుమంబులమెంచి భ్రమనుగోయగబోతే। వెప రక్తిమదోఘనుసాం। పెసగగనానఖములందు నిం దునిఘాస్యా॥

లక్ష్మీ:—ద్విపద॥ నీవెన్నివిధముల నేరుపు లోఢ। భావించెప్పినపంకజనేత్ర। నేనమ్మజాల ను నిశ్చయంబుగను। మానితంబుగను ప్రమా ణంబుచేశి। నాసంశయముదీర్చు నగరాజధీర। వాసవముఖదేవ వందితచరణ। చెప్పెడిదేమిచే సినక్రియల్ బాంకి। తప్పించుకొన నీకెతగియను

కాంత । చల్లనైనవనులకుచిత్తజరూప । వల్లభ బాల
శ్రీవసుమతీపాలా ॥

కేశవ:— సీ॥ యేవెన్నివిధములవేడినగాని ।
మానినీమణిశిక్షప్రమాణమును లేని । పామునైనను
నాశబట్టెదనింక । నామాటనమ్మవే నలినాయ
తాక్షి ॥

లక్ష్మి:— సీ॥ పామువిూదయనుప్రుడు పవళించు
వానికి । పాముకాలుకొంతపనిదలంప । యిట్టిగా
రడంబుతెల్లనునావద్ద । పనికిరావుయిపుడు బాల
కృష్ణా ॥

కేశవ:— క॥ అటునమ్మవేనిచూడుము ।
చటులదవాగ్నిశిఖానిచయజాజ్వల్య । స్ఫుటదవ
లయునేముట్టెద । కుటిలాలకినమ్ముమింక కౌదవే
లనికే ॥

లక్ష్మి:— కం॥ భగభగమండుచుదిక్కులు । పొ
గలెగయుదవానలంబు పొందికచాలకే । దిగ
మింగువానికనలము । తగబట్టుల కేమివింత ధరణి
స్థలిలోకే ॥

క॥ నీకతిశయంబుగనా । పైకూరిమిగలిగనే
ని ప్రకటముగాగనే । నీకుశలమేర్పండగ । బా
కేత్వము పలికిరమ్ముపంకజనేత్రా ॥

కేశవ:— కం॥ బాకేత్వమియ్యనేరన । నా

కోడలుగాదెవాణినామాటలలర। నోకొరకల దుగదగునా। నాకోరికెదీర్చు లేమ నయగుణధామా॥

కం॥ భేరీనాదముభాభా। భూకీవిభవయువన సతుల బొడగనబూబూ। చీకులరుగగనభీభీ। అరయంగాగొల్లవారలందురు బేబే॥

మంగళం.

పారువేట కథాసంగ్రహము సంపూర్ణము.

మంగళము.

కర్నూలు- బాలకవి. శతావధాని. దోమా. వెంకటస్వామిగుప్త ప్రణీతము.

నాటిరాగం ("కనుగొంటిని" వలె) ఆదితాళం.

జయమంగళం। నిత్య రాజముఖ॥

భయవారక శూరా। న్యాయనాథ దేవ॥జయ॥

భక్తానుకూల। పరమార్థలోల।

యుక్తిప్రిపాల। సూక్తిసుశీల॥జయ॥

కరిరాజునాడు। మొఱలిడవిని।

యరమరబాపి। నావయ్యశ్రీశ॥జయ॥

ధరనోరుగంటి। పురకేశవేశ।

వరబాలకవి। వెంకయాఖ్యనుత॥జయ॥



10295